

ఐఎఎఫ్‌కు దరఖాస్తు చేసుకోండి : కలెక్టర్ వెట్రిసెల్వి

ఏలూరు : ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్ కోసం ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 24వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునని కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఎయిర్‌ఫోర్స్ అధికారి ఎన్.సందీప్ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో అగ్నివీర్ వాయువు రిక్రూట్‌మెంట్ గురించి అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అగ్నివీర్ వాయువు రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి ఈ నెల 24వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేలా అన్ని కళాశాలల్లో 17.5 సంవత్సరాల నుంచి 21 సంవత్సరాల్లోపు వయస్సు కలిగిన విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసరుకు సూచించారు. ఎయిర్‌ఫోర్స్ అధికారి ఎన్.సందీప్ మాట్లాడుతూ అక్టోబరు 18 నుంచి ఆన్‌లైన్లో పరీక్షలు నిర్వహిస్తారన్నారు. సమావేశంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి జి.ప్రవీణ్‌కృష్ణ, సెట్‌వెల్ మేనేజర్ పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

ధాన్యం.. దైన్యం..!



రబీ ధాన్యం అమ్మి రెండు నెలలైనా అందని సొమ్ము
పశ్చిమలో రూ.400 కోట్లు, ఏలూరు జిల్లాలో రూ.45 కోట్లు బకాయి
ఎప్పటికి జమవుతాయో తెలియని పరిస్థితి
ఖరీఫ్ పెట్టుబడుల కోసం రైతులు నానావస్థలు
ప్రభుత్వం వెంటనే సొమ్ము చెల్లించాలని రైతుల వేడుకోలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

రబీలో వరిసాగు చేసిన రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. పండిన పంటను విక్రయించి నెలలు గడుస్తున్నా సొమ్ము మాత్రం అందని దుస్థితి నెలకొంది. గత పాలకులు చేసిన తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వం వెంటనే సరిచేసి ధాన్యం సొమ్ము జమ చేయాలని అన్నదాత వేడుకుంటున్నాడు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలవ్యాప్తంగా రబీలో మూడు లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేశారు. పశ్చిమగోదావరి జిల్లాలో 7.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా 6.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. దాదాపు రూ.1300 కోట్లు విలువ చేసే ధాన్యం రైతుల నుంచి కొనుగోలు జరిగింది. ఏప్రిల్ 28వ తేదీకి ముందు రూ.400 కోట్లు జమ చేశారు. తర్వాత రైతులకు చెల్లింపులు జమ చేయకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఏలూరు జిల్లాలో 2.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం పెట్టుకోగా రెండు లక్షల 161 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగింది. దాదాపు రూ.440 కోట్లు ధాన్యం సొమ్ము రైతులకు చెల్లించాల్సి ఉండగా ఏప్రిల్ 28వ తేదీ వరకూ రూ.196.09 కోట్లు మాత్రమే చెల్లించారు. నెలలు గడుస్తున్నా మిగిలిన ధాన్యం సొమ్ము జమ కాలేదు. కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో ధాన్యం సొమ్ము జమపై అయోమయం నెలకొంది. దీంతో రైతులు, రైతుసంఘాలు మంత్రులు, ఎంఎల్ఎలు, అధికారులకు తమ గోడు చెప్పుకుంటూ వినతిపత్రాలు ఇచ్చారు. రెండు నెలలు గడిచినా డబ్బు జమ కాలేదని, రబీలో పెట్టుబడులకు తెచ్చిన అప్పులు వాళ్లు నుంచి ఒత్తిళ్లు పెరుగుతున్నాయని రైతులు లబోదిబోమన్నారు. దీంతో జులై మొదటివారంలో ప్రభుత్వం ధాన్యం బకాయిలు కింద రూ.వెయ్యి కోట్లు విడుదల చేసింది. మే పదోతేదీ వరకూ ధాన్యం విక్రయించిన రైతులకు ఈ సొమ్ము చెల్లించాలని నిర్ణయించి చెల్లింపులు చేసింది. దీంతో పశ్చిమగోదావరి జిల్లాలో రూ.900 కోట్ల ధాన్యం బకాయిలకుగాను రూ.500 కోట్లు, ఏలూరు జిల్లాలో రూ.242 కోట్లకుగాను రూ.197 కోట్లు వరకూ చెల్లింపులు జరిగాయి. మే పదో తేదీ తర్వాత ధాన్యం విక్రయించిన ఏఒక్క రైతుకూ ధాన్యం సొమ్ము జమ కాలేదు. దీంతో ఇంకా 'పశ్చిమ'లో రూ.400 కోట్లు, ఏలూరు జిల్లాలో రూ.45 కోట్లు మొత్తం రూ.445 కోట్లు ధాన్యం బకాయిలు రైతులకు చెల్లించాల్సి ఉంది. ధాన్యం విక్రయించి రెండు నెలలు గడిచిపోయింది. దీంతో ధాన్యం సొమ్ము చెల్లించాలని మిగిలిన రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఖరీఫ్ పెట్టుబడుల కోసం నానావస్థలు

ధాన్యం సొమ్ము అందకపోవడంతో రైతులు ఖరీఫ్ పెట్టుబడుల కోసం నానావస్థలు పడుతున్నారు. ముఖ్యంగా కౌలురైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రబీలో అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టారు. ధాన్యం సొమ్ము అందకపోవడంతో అప్పులు ఇంకా తీరలేదు. దీంతో కొత్తగా పెట్టుబడికి అప్పు తెచ్చుకునే పరిస్థితి లేకుండాపోయింది. దీంతో భార్యల మెడలో పుస్తెలు తాకట్టు పెట్టి ఖరీఫ్ పెట్టుబడులు పెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. ఖరీఫ్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నాట్లు పెద్దఎత్తున వేస్తున్నారు. ఇప్పటికే ఎకరాకు రూ.పది వేలకుపైగా రైతులు పెట్టుబడి పెట్టారు. ధాన్యం సొమ్ము అందితే పెట్టుబడుల కోసం ఇబ్బందులు పడాల్సిన పని ఉండేది కాదు. ధాన్యం సొమ్ము అందక నానాయాతన పడుతున్నారు.

ధాన్యం కొనుగోలు రుణం కోసం కేబినెట్ ఆమోదం

పౌర సరఫరాల శాఖకు సంబంధించి ధాన్యం కొనుగోలు నిమిత్తం రూ.3,200 కోట్లు రుణం తీసుకునేందుకు మంగళవారం జరిగిన రాష్ట్ర మంత్రిమండలి ఆమోద ముద్ర వేసింది. ఈ రుణం వచ్చాక ధాన్యం సొమ్ము జమ చేస్తారా.. ముందుగానే చెల్లిస్తారా వేచిచూడాలి. రుణం వచ్చే వరకూ రైతులు వేచిచూడాలంటే చాలా ఆలస్యమయ్యే పరిస్థితి ఏర్పడనుంది. ఇప్పటికే ధాన్యం సొమ్ము కోసం నానా ఇబ్బందులు పడుతున్నామని, త్వరితగతిన సొమ్ము జమ చేయాలని రైతులు కోరుతున్నారు.

చిన్నారులతో సరదాగా..!

బుజ్జాయిలతో మమేకమైన కలెక్టర్ వెట్రిసెల్వి


చిన్నారులతో కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

కరోనా ఎంతటి భీభత్సం సృష్టించిందో అందరికీ తెలుసు. అయినవారిని పొట్టనబెట్టుకోవడంతో చాలా మంది చిన్నారులు అనాథలయ్యారు. అలాంటి పిల్లలను ఆదుకునేందుకు ఏర్పాటు చేసిన పిఎం కేర్ కింద ఉన్న పిల్లలతో కలెక్టర్ కె.వెట్రిసెల్వి మంగళవారం కొద్దిసేపు వారితో సరదాగా గడిపి వారిలో ఉత్సాహం నింపారు. విధినిర్వహణలో బిజీగా ఉన్నప్పటికీ చిన్నారులను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని వారితో మమేకమై మాటామంతీ కలిపారు. పిఎం కేర్ బాల పథకంలో మైనారిటీ తీరిన లబ్ధిదారులైన ఒక యువతి వివాహం చేసుకుని చిన్నారికి జన్మనిచ్చింది. ఆ బుజ్జాయిని తన ఒడిలోకి చేర్చుకుని కలెక్టర్ కొద్దిసేపు సరదాగా గడిపారు. దీనికి ముందు స్థానిక కలెక్టరేట్ గౌతమి హాలులో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ బాలల (పిఎంకె బెనిఫిషరీస్) వ్యక్తిగత యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చదువు పట్ల ప్రతిఒక్కరూ శ్రద్ధ పెట్టిఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకొని సమాజంలో గౌరవప్రదమైన స్థితిలో ఉండాలన్నారు. ఎటువంటి ఇబ్బందులున్నా స్వయంగా తనకు తెలియజేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో 18 సంవత్సరాల వయస్సు నిండిన బాల బాలికలకు రూ.10 లక్షల డిపాజిట్ అయిన పోస్టల్ ఎకౌంట్స్‌కు సంబంధించినటువంటి పాస్‌బుక్స్ 19 మందికి అందించారు. కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ డి.శ్రీనివాస్, జిల్లా మహిళా, శిశుసంక్షేమ శాఖాధికారి కెవిఎల్.పద్మావతి, జిల్లా బాలల సంరక్షణాధికారి డాక్టర్ సిహెచ్.సూర్యచక్రవేణి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రాజీవ్, డిఇఒ ఎస్.అబ్రహం, జిల్లా లీడ్‌బ్యాంక్ మేనేజర్ డి.నీలాద్రి, ఎల్ఎస్ఇ కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష జి.రాధాకృష్ణ, బాలల సంక్షేమ సమితి సభ్యులు పి.వెంకటేశ్వరరావు, కె.హైమావతి, సిహెచ్.రాజేశ్వరరావు, డిసిపియు సిబ్బంది ఇనిస్టిట్యూషనల్ కేర్ సిహెచ్.శ్రీకాంత్, జాహ్నవి, బాలస్వామి, రాజేష్, రాజకుమార్, సునీత, మాధవి, శంకర్, రాజు ధనలక్ష్మి, 39 మంది బాలలు, వారి సంరక్షకులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి గురై విద్యార్థి మృతి

ప్రజాశక్తి - పోలవరం


బాలుడి మృతదేహం

ఆరో తరగతి విద్యార్థి విద్యుదాఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయాడు. దీనికి సంబంధించి పోలవరం ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పాత పోలవరం గ్రామానికి చెందిన కోవేటి ప్రసాద్ (11) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. మంగళవారం ఉదయం కడెమ్మ స్లూయిస్ వద్ద తోటి పిల్లలతో ఆడుకుంటూ కడెమ్మ గేట్ల దగ్గర నీటి వద్దకు వెళ్తూ మార్గమధ్యంలో తెగిపడిన ఎల్‌టి కరెంట్ వైర్‌ను తాకాడు. దీంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. స్థానికులు హుటాహుటీన పోలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. విద్యార్థి తండ్రి పోసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. విద్యుత్ ప్రమాదంపై విద్యుత్ శాఖ ఎఇ కొండ సత్యనారాయణను వివరణ కోరగా తెగిపడిన వైరు న్యూట్రల్ వైరు అని చెప్పారు. బాలుడి కుటుంబానికి విద్యుత్ శాఖ తరపున నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.


ధర్నా చేస్తున్న ఉపాధి హామీ కూలీలు

బకాయిలు చెల్లించాలని ఉపాధి కూలీల ధర్నా

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలని కోరుతూ స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద కెవిపిఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యాన మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ మాట్లాడుతూ నాలుగు నెలలుగా ఉపాధి కూలీలు చేస్తున్న పనులకు సంబంధించి బకాయిలు ఇవ్వాలని కోరారు. కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, అర్ధాకలితో అలమటిస్తున్నారని తెలిపారు. కూలీలకు పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని, పనిముట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బి.డేవిడ్‌రాజు వరక రాజు, ఎం.వెంకటేశ్వరరావు, టి.శామ్యూల్, బి.విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

మా సొమ్ము కాజేసినవారిపై చర్యలు తీసుకోండి

చందన్నపాలెం డ్వాక్రా మహిళల ధర్నా



డిఆర్‌డిఎ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న డ్వాక్రా మహిళలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

లింగపాలెం మండలం మఠంగూడెం పంచాయతీ పరిధిలోని చందన్నపాలెంలో 13 గ్రామసంఘాల సొమ్ము, పేదల సొమ్ము సుమారు రూ.28 లక్షల 5,299లు మండల ఎపిఎం, గ్రామ విఒఎ, ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ స్వాహా చేశారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పివి.రామకృష్ణ ఆరోపించారు. ఈ అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం స్థానిక డిఆర్‌డిఎ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహిళలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ డ్వాక్రా రుణాలు, పేదలకు మహిళలకు ఆసరాగా ఉన్న నిధులు, రుణాల సొమ్ము 13 గ్రామ సంఘాల నుండి విఒఎ, ఎపిఎం, బ్యాంక్ మేనేజర్ స్వాహా చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. మండలంలో మూడు నెలల క్రితమే ఈ విషయం వెలుగుచూసినా జిల్లా అధికారులు తమ దృష్టికి రాలేదని చెప్పడం సిగ్గుచేటన్నారు. సొమ్ము స్వాహా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విఒఎ ద్వారా పేదల కుటుంబాలు ప్రతినెలా ధర్మాజీగూడెం ఎస్‌బిఐ బ్రాంచిలో రుణ వాయిదాలు చెల్లిస్తున్నారని తెలిపారు. అయితే ఆ సొమ్మును పక్కదారి పట్టించారని ఆరోపించారు. డ్వాక్రా సంఘాలు తీర్మానాల పుస్తకాలు, బ్యాంకు చెక్ పుస్తకాలు, సంఘాలకు సంబంధించిన మెటీరియల్ మొత్తం ముగ్గురి చేతుల్లోనే పెట్టుకుని ఈ సొమ్ము స్వాహా చేశారని ఆరోపించారు. చట్టప్రకారం ఫోర్జరీ సంతకాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్నా అనంతరం డిఆర్‌డిఎ పీడీ విజయరాజుతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. వారం రోజుల్లో ఒక బృందాన్ని పంపించి సమగ్ర దర్యాప్తు జరుపుతామని, ఎవరైతే నిందితులు ఉన్నారో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పీడీ హామీ ఇచ్చారు.

నూజివీడు ఆసుపత్రి అభివృద్ధికి సహకరిస్తాం

సందర్శించిన కేంద్ర బృందం



ఆసుపత్రిలో కేంద్ర బృందం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు ఏరియా ఆసుపత్రిని నాన్ కమ్యూనికేయబుల్ డిసీజెస్ (ఎన్‌సిడి) వైద్య బృందం మంగళవారం పరిశీలించింది. వెస్ట్ బెంగాల్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ నారాయణ స్వరూప్ నిగం ఆధ్వర్యంలో 11 మంది ప్రత్యేక వైద్య బృందం ఆసుపత్రిలోని అన్ని రకాల వైద్య విభాగాలను పరిశీలించి కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆసుపత్రిలో ఇటీవల నిర్మించిన నూతన భవనాన్ని పరిశీలించారు. నూజివీడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని వెస్ట్ బెంగాల్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ నారాయణ స్వరూప్ నిగం అన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్ర సింగ్ మాట్లాడుతూ ప్రత్యేక బృందం అన్ని విభాగాలను పరిశీలించి అభివృద్ధికి సహకరిస్తా మన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఒ డాక్టర్ నరేంద్రకృష్ణ, డాక్టర్ లక్ష్మీనారాయణరావు పాల్గొన్నారు.


అంబులెన్సులో ప్రసవించిన గర్భిణి

అంబులెన్స్‌లో ప్రసవం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలంలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన గర్భిణి బుల్లి శ్వేతకు పురిటి నొప్పులు వస్తున్నాయని కుటుంబ సభ్యులు 108కి సమాచారం అందించారు. దీంతో ఆమెను అంబులెన్స్‌లో బుటాయ్యగూడెంలోని ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా రామారావుపేట జంక్షన్ వద్దకు వచ్చేసరికి ఆమెకు నొప్పులు ఎక్కువై ఆడ బిడ్డకు జన్మనిచ్చినట్లు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. వారిని వెంటనే బట్టాయగూడెంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు చెప్పారు. అంబులెన్స్ సిబ్బంది ఎఎన్ఎం రాధ, పుల్లారావు, ఆశా కార్యకర్త వసంతలను వైద్యులు అభినందించారు

ఒక్క ఎకరా కూడా మునగకూడదు

రెండో రోజు కొనసాగిన మురుగుబోదె పూడితతీత
పనులను పర్యవేక్షించిన ఎంఎల్ఎ ధర్మరాజు


పూడిక తీత పనులను పర్యవేక్షిస్తున్న ఎంఎల్ఎ ధర్మరాజు

ప్రజాశక్తి - ఉంగుటూరు

బాదంపూడి నుంచి నాచుగుంట వరకూ 3.4 కిలోమీటర్ల పొడవునా నాచుగుంట క్వారీ మురుగుబోదె కారణంగా ఒక్క ఎకరం కూడా ముంపుబారిన పడకూడదని ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు అధికారులను ఆదేశించారు. ఈ బోదె వల్ల పొలాలు ముంపు, రైతుల కష్టనష్టాలపై ప్రజాశక్తిలో కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు తెలిసిందే. ఎంఎల్ఎ సోమవారం స్థానిక రైతులతో కలసి ముంపు పొలాలు, మురుగుబోదెను పరిశీలించి పూడిక తీయించాలని అధికారులకు చెప్పివెళ్లారు. మంగళవారం ఆయన మళ్లీ పనులను పర్యవేక్షించేందుకు బాదంపూడి వచ్చారు. అక్కడ కూలీలతో జరుగుతున్న పూడికతీత పనులను పరిశీలించారు. అనంతరం అక్కడ నుంచే ఉన్నతాధికారులతో ఫోనులో మాట్లాడారు. రేపటి నుంచి పూర్తిస్థాయిలో వీడ్ తొలగేలా క్రిమిసంహారక మందు పిచికారీ చేయిస్తామని డ్రెయినేజి ఎఇ సత్యనారాయణ అన్నారు. బోదె వెంబడి ఆక్రమణదారులకు నోటీసులిచ్చి తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులను ఎంఎల్ఎ ఆదేశించారు.

విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

నూజివీడు డిఎస్‌పి లక్ష్మయ్య


డిఎస్‌పిని సత్కరిస్తున్న కళాశాల సిబ్బంది

ప్రజాశక్తి - దెందులూరు

విద్యార్థులు వ్యసనాలకు, ర్యాగింగ్‌కు దూరంగా ఉండి చదువులో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని నూజివీడు డిఎస్‌పి గోలి లక్ష్మయ్య అన్నారు. తల్లిదండ్రులను గౌరవిస్తూ గురువులను పూజిస్తూ మంచి ఉత్తములుగా విద్యార్థులు ముందుకు పోవాలన్నానరు. దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామంలోని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల ఆవరణలో వ్యాయామ విద్యార్థులకు మనిషి ఎలాంటి గుణములు కలిగి ఉండాలి అనేదానిపై ప్రిన్సిపల్ డాక్టర్ పి.నతానియల్ ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూజివీడు డిఎస్‌పి లక్ష్మయ్య మాట్లాడుతూ మన మేదస్సు మంచివైపు ప్రయాణిస్తుందా చెడు వైపు వెళ్తుందా అనేది ఆలోచన చేసుకుని ఎంచుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పట్టుదల, కృషితో ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కొండపల్లి శ్రీనివాసరావు, దెందులూరు ఎస్ఐ స్వామి, పెద్ద చింతలపూడికి చెందిన డాక్టరేట్ పొందిన సీనియర్ ఉపాధ్యాయుడు సుధాకరరావు పాల్గొన్నారు.

మిరప పంట సాగుతో అధిక లాభం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ఉత్తర తేలిక ప్రాంత నేలల్లో మిరప పంట సాగుతో అధిక దిగుబడి సాధించవచ్చుని కేంద్రీయ పొగాకు పరిశోధన కేంద్ర హెడ్ వైవి.సుబ్బయ్య తెలిపారు. స్థానిక సిటిఆర్ఐలో మిర్చి రైతులకు మంగళవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాణిజ్య పంటల సాగులో పొగాకు తర్వాత మిరప పంటకు కూడా మంచి డిమాండ్ ఉందన్నారు. మిరప పంట సాగులో మేలు రకపు విత్తనాలను ఎంచుకోవాలని, తద్వారా రైతుకు అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. అనంతరం గిరిజన ఉప ప్రణాళిక ఛైర్‌పర్సన్ డాక్టర్ సుమన్ కళ్యాణి మాట్లాడుతూ వాణిజ్య పంటలు పండించే గిరిజన ప్రాంత రైతులకు సిటిఆర్ఐలో అనేక రకాల రాయితీ పథకాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఉద్యానవన శాఖ అధికారిణి నవీన మాట్లాడుతూ మిరప పంట సాగులో ఉద్యానవన శాఖ ద్వారా గిరిజన రైతులకు మల్చింగ్‌ను రాయితీపై ఇస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా మొక్క ఎదుగుదలలో చీడ పీడల బారిన పడకుండా మొక్క సాఫీగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం గిరిజన ఉప ప్రణాళికలో భాగంగా పలువురు గిరిజన రైతులకు ఉచితంగా బ్యాటరీ స్ప్రేయర్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్లు, పూర్ణబిందు, హేమ, నవీన మణి మాల, పామ్ మేనేజర్లు వెంకటేష్, టి.రమేష్, దేవానంద్ పాల్గొన్నారు.

ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలి

జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస విశ్వనాథ్


పరిసరాలను పరిశీలిస్తున్న డిపిఒ శ్రీనివాసవిశ్వనాథ్

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించాలని జిల్లా పంచాయతీ అధికారి తూత్తిక శ్రీనివాస విశ్వనాథ్ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని తాటియాకులగూడెం పంచాయతీ కార్యాలయాన్ని ఆయన మంగళశారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పని తీరు గురించి ఆరా తీసి పలు రికార్డులను పరిశీలించారు. తాగునీటి ట్యాంకును పరిశీలించారు. అనంతరం మండలంలో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమల గురించి ఇఒపిఆర్‌డి నిఖిల్ మధు శరణ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిపిఒ శ్రీనివాసవిశ్వనాథ్ మాట్లాడుతూ తాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయడం ద్వారా గ్రామస్తులకు సురక్షిత నీటిని అందించవచ్చని సూచించారు. ఇఒపిఆర్‌డి పంచాయతీ సెక్రటరీలు ప్రతిరోజు గ్రామాల్లో పరిశుభ్రతను మానిటర్ చేయాలని ఆదేశించారు. పైపులైన్ లీకేజీలు అరికట్టకపోతే తాగునీరు కలుషితమై డయేరియా ప్రబలుతుందని వెంటనే లీకేజీలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆగస్టు 31 వరకు స్టాప్ డయేరియా కాంపెయిన్ నినాదంతో డయేరియా నియంత్రణపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. సీజన్ మారినందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వీరలక్ష్మి, దేవప్రియుడు, విస్తరణ అధికారి నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సమగ్రాభివృద్ధికి మిషన్ శక్తి తోడ్పాటు

ఐసిడిఎస్ నూజివీడు సిడిపిఒ ఎస్‌వై.నూరానీ

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

మహిళలకు, ఆడపిల్లలకు రక్షణ, సంరక్షణతో పాటు వారికి అవసరమైన సహాయాన్ని అందించడంతో పాటు మహిళా సమగ్రాభివృద్ధికి తోడ్పాడటమే మిషన్ శక్తి ముఖ్య ఉద్దేశమని ఐసిడిఎస్ నూజివీడు సిడిపిఒ ఎస్‌వై.నూరానీ అన్నారు. ఆగిరిపల్లి కొండకాలనీ ఎంపిపి పాఠశాలలో తల్లులకు, అంగన్వాడీ కార్యకర్తలకు మిషన్ శక్తిపై మంగళవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమెన్ హెల్ప్‌లైన్(181), చైల్డ్‌హెల్ప్ లైన్(1098), ఆడపిల్లను రక్షించడం, చదివించడం, నారీ అదాలత్, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ కమిషన్(ఎన్‌జిఒ) డాక్టర్ బి.దాసు, ఐసిడిఎస్ నూజివీడు ఎసిడిపిఒ డివివి.నాగేశ్వరి, సూపర్‌వైజర్లు జి.రాగమయి, ఎల్.సులోచన, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

సిబి కెనాల్‌కు తాగునీరు విడుదల

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని ప్రధాన పంటకాల్వల్లో ఒకటైన క్యాంప్ బెల్ కెనాల్‌కు అధికారులు తాగు నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం నీరు కాలువలో ఉధృతంగా ప్రవహిస్తుంది. ప్రస్తుతం 200 క్యూసెక్కుల నీటిని తాగునీటి అవసరాల కోసం అధికారులు విడుదల చేసినట్లు జల వనరుల శాఖ వడాలి సెక్షన్ జెఇ బి.సిద్ధార్థ తెలిపారు. కాలువ ద్వారా వస్తున్న నీరు కేవలం తాగునీటి అవసరాల కోసమేనన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీల కార్యదర్శులు కాలువ ద్వారా వస్తున్న తాగునీటిని మంచినీటి చెరువుల్లో నింపుకోవాలన్నారు. కాలువ ద్వారా వచ్చే నీటిని ఎవరైనా ఆక్వా చెరువులకు దారి మళ్లిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొదట ప్రాధాన్యతగా మంచినీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపుకునేందుకు అధికారులు ఆదేశాలు జారీ చేశారన్నారు. మండలంలోని ప్రధాన రెండు పంట కాలువలకు అధికారులు నీరు విడుదల చేయడంతో పోల్ రాజ్ కెనాల్, సిబి కెనాల్ జలకళతో కళకళలాడుతున్నాయి.

కూలిన పెంకుటిల్లు గోడ

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - కామవరపుకోట


కూలిపోయిన ఇంటి గోడ

తుపాను కారణంగా కొన్ని రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో కామవరపుకోటకు చెందిన నూనె సుబ్బలక్ష్మికి చెందిన పెంకుటిల్లు ఇటుకల గోడ మంగళవారం ఉదయం ఒక్కసారిగా కూలిపోయింది. గట్టిగా శబ్దం రావడంతో చుట్టుపక్కల వారు భయంతో ఘటన స్థలానికి వచ్చారు. సుబ్బలక్ష్మి భర్త గతంలో మృతి చెందడంతో ఆమె ఒంటరిగా ఆ ఇంట్లో నివాసం ఉంటుంది. ఇంట్లో పక్కగదిలో ఉన్న ఆమె క్షేమంగా ప్రమాదం నుంచి బయటపడింది. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు.

అగ్నివీర్‌పై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

సర్ సిఆర్.రెడ్డి అటానమస్ కళాశాలలోని ఆడియో విజువల్ హాలులో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్, ట్రైనింగ్, సెట్‌వెల్, కళాశాల ఎన్‌సిసి యూనిట్స్-1,2 వారి సంయుక్త ఆధ్వర్యంలో భారత సైనిక విభాగానికి సంబంధించిన అగ్నివీర్ పథకంపై ఎన్‌సిసి కేడెట్స్‌కు, ఇతర విద్యార్థులకు మంగళవారం అవగాహనా కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ కెఎ.రామరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నివీర్ పథకాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల కరస్పాండెంట్ కెఎస్.విష్ణుమోహన్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం అగ్నివీర్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్ ఎన్.సందీప్, పి.ప్రవీణ్‌కృష్ణ, డిస్ట్రిక్ట్ నేషనల్ కేర్ సర్వీస్ కో-ఆర్డినేటర్ పి.ప్రవీణ్‌కృష్ణ, సెట్‌వెల్ మేనేజర్ పి.సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు పలు అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్, కార్యక్రమ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎ.ధర్మేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రం ఇన్‌ఛార్జులకు శిక్షణ

ప్రజాశక్తి - ముసునూరు

2024 - 25 వార్షిక ప్రణాళికలో భాగంగా ప్రస్తుతం అమలులో ఉన్న పథకాలపై రైతు సేవా కేంద్రం ఇన్‌ఛార్జులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు మండల ఉద్యానవనాధికారి కె.జ్యోతిప్రియాంక తెలిపారు. మండలంలోని 16 గ్రామ సచివాలయాల్లో ఉద్యానవన అసిస్టెంట్ దిగువ స్థాయి అధికారులతో శిక్షణ కార్యక్రమంలో భాగంగా కొత్తగా పండ్ల తోటలు (మామిడి, నిమ్మ, కోకో, కొబ్బరి)తో పాటు ఆయిల్ పామ్, కూరగాయ మొక్కలు వేసుకునే రైతులు, పందిరి ద్వారా కురగాయలు పండించే రైతులు రైతు సేవా కేంద్రాలకు వెళ్లి రాయితీ పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

చేపల మార్కెట్ తనిఖీ

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

కొనుగోలుదారులు, వ్యాపారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు మంగళవారం ఉదయం మెయిన్‌బజార్‌లోని చేపల మార్కెట్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆక్రమణలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు.

అంగన్వాడీ ఆవరణ శుభ్రతకు చర్యలు

ప్రజాశక్తి - ఉంగుటూరు

మండలంలోని నల్లమాడు పంచాయతీ పరిధి రామచంద్రపురం అంగన్వాడీ కేంద్రం ఆవరణలో పొదలు, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. జనసేన, టిడిపి నాయకులు కార్యకర్తలతో అంగన్వాడీ కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. చుట్టూ చెరువు కారణంగా తేమ వల్ల పొదలు, పాదులు పెరిపోతున్నాయి. తూడులను బాగు చేయించేలా పంచాయతీ ఉపాధి హామీ చట్టంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో జంగిల్ క్లియర్ చేపట్టేందుకు జనసేన, టిడిపి గ్రామ నాయకులు ముందుకు వచ్చారు. అవసరమైతే తమ సొంత ఖర్చులతో అంగన్వాడీ కేంద్రం ఆవరణ బాగు చేస్తామని నాయకులు ముందుకు ముందుకు వచ్చారు.

ముత్తారెడ్డికి ఎంఎల్ఎ రోషన్‌కుమార్ పరామర్శ

ప్రజాశక్తి - చింతలపూడి


ముత్తారెడ్డిని పరామర్శిస్తున్న ఎంఎల్ఎ రోషన్

ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకున్న టిడిపి చింతలపూడి నియోజకవర్గ మాజీ కన్వీనర్, ఎఎంసి మాజీ ఛైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డిని ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్ పరామర్శించారు. ముత్తారెడ్డిని నివాసంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంగళవారం కలుసుకుని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముత్తారెడ్డి త్వరగా కోలుకుని చింతలపూడి నియోజకవర్గ ప్రజలకు, పార్టీకి సేవ చేయాలని ఆకాంక్షించారు.

లయన్స్ క్లబ్ మండలాధ్యక్షునిగా రామ్‌గోపాల్

జంగారెడ్డిగూడెం టౌన్ :జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం మంగళవారం బాధ్యతలు స్వీకరించింది. జంగారెడ్డిగూడెంలోని శ్రీ మల్లాది సీతారామలింగేశ్వరరావు రోటరీ కమ్యూనిటీ హాలులో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. రోటరీ జిల్లా 3020 గవర్నర్, విజయనగరానికి చెందిన ప్రముఖ చిన్నపిల్లల డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు హాజరై అధ్యక్షునిగా ఊడా రామ్‌గోపాల్ (గోపి), కార్యదర్శిగా బవిరిశెట్టి హనుమాన్ తిలక్‌తో కూడిన నూతన కార్యవర్గానికి బాధ్యతలు అందించారు. గౌరవ అతిథిగా జంగారెడ్డిగూడేనికి చెందిన ప్రముఖ యువ చార్టర్డ్ అకౌంటెంట్ దాకారపు కృష్ణ హాజరయ్యారు. సభను కెఎల్ఎన్.ధనకుమార్ నిర్వహించగా సభాధ్యక్షునిగా చామర్తి శ్రీరాములు వ్యవహరించారు. అంతర్జాతీయ రోటరీ వ్యవస్థాపకులు పాల్ హారీస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ రాణిస్తున్న ముగ్గురు విద్యార్థులకు ప్రోత్సాహక నగదు సహకారాన్ని రోటరీ అసిస్టెంట్ గవర్నర్ దాకారపు కృష్ణ వ్యక్తిగత వితరణతో అందించగా పాలపర్తి శ్రీనివాస్ తమ వంతు వితరణకు సహకరించారు.

రుణమాఫీ చెల్లించాలి

ప్రజాశక్తి - నిడమర్రు

రైతు రుణమాఫీ చెల్లించాలని కోరుతూ రైతు సంఘం కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ శేఖర్‌కు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి వెలగలేటి మోహన్ మాట్లాడుతూ 2022 సంవత్సరం నుంచి రుణమాఫీలు అందడంలేదన్నారు. కొత్తగా వచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రైతులకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని, వెంటనే రుణమాఫీ అందించాలని కోరారు.

నేరాలు - ఘోరాలు

బాలికపై అత్యాచారం : నలుగురిపై పోక్సో కేసు

టి.నరసాపురం :ఇంటర్ చదువుతున్న 16 ఏళ్ల ఎస్‌సి సామాజిక తరగతికి చెందిన బాలికపై అత్యాచారానికి పాల్పడిన యువకుడిపై, అతనికి సహకరించిన మరో ముగ్గురిపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఒక గ్రామానికి చెందిన ఎస్‌సి సామాజిక తరగతికి చెందిన బాలిక జంగారెడ్డిగూడెం ప్రయివేట్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి చేసి ఇంటి వద్దే ఉంటుంది. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన 20 ఏళ్ల యువకుడు తాడి నాగకుమార్ స్థానికంగా హైస్కూల్ చదివే సమయంలో ప్రేమపేరుతో బాలిక వెంటపడి వేధించేవాడని, ఆ సమయంలో బాలిక కూడా అతనిని ప్రేమించిందని, ఈ క్రమంలో గతేడాది ఆగస్టు నెలలో జంగారెడ్డి గూడెం హాస్టల్లో ఉంటూ చదువుతున్న బాలిక సెలవులకు ఇంటికొచ్చి తిరిగి హాస్టలుకు వెళ్లగా హాస్టల్ తెరవలేదు. విషయం తెలుసుకున్న యువకుడు జంగారెడ్డిగూడెం వెళ్లి బాలికను గ్రామానికి తీసుకొచ్చి అదే రాత్రి స్థానిక సచివాలయంలో ఉంచి బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఈ నెల ఆరో తేదీ రాత్రి 12 గంటల సమయంలో యువకుడు బాలికకు ఫోన్ చేసి మాట్లాడాలని చెప్పి మరో యువకుని సాయంతో బాలికను స్థానిక సచివాలయం వద్దకు తీసుకురాగా అక్కడ ఉన్న మరో ఇద్దరు యువకులు కలిసి బాలికను బలవంతంగా నిందితుని వాహనంపై ఎక్కించుకుని ఏలూరు రైల్వే స్టేషన్ వద్దకు తీసుకెళ్లారు. అక్కడ నుంచి నిందితుడు బాలికను రైలులో వైజాగ్ తీసుకెళ్లి హోటల్లో ఉంటూ పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని, అనంతరం ఇంటికి తీసుకొచ్చి దింపి వెళ్లిపోయాడని బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గోపీనాథపట్నంలో చోరీ

ఉంగుటూరు :చేబ్రోలు - దూబచర్ల ఆర్అండ్‌బి రహదారి గోపీనాథపట్నం ఊరి చివరి ఫ్లిఫ్‌కార్డ్ హబ్‌లో చోరీ జరిగిన ఘటనపై సోమవారం రాత్రి కేసు నమోదు చేసినట్లు చేబ్రోలు ఎస్ఐ మణికుమార్ చెప్పారు. వెనుక నుంచి షట్టర్లు తెరచి లోపలికి ప్రవేశించి ఇద్దరు ముసుగు దొంగలు ఈ చోరీకి పాల్పడినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఆన్‌లైన్ వస్తువులు డెలివరీ చేసే ఈ దుకాణంలో శని, ఆదివారాలు బ్యాంకుకు సెలవు కావడంలో రెండు లాకర్లల్లో ఉంచిన రూ.3.40 లక్షల అపహరించుకుపోయినట్లు గుర్తించారు. వేలిముద్ర క్లూస్ టీం వచ్చి శోధించి ఆధారాలు తీసుకెళ్లారు. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు వెల్లడించారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

బుట్టాయగూడెం రూరల్ :మండలంలోని రవ్వరిగూడెం పంచాయతీ ఇటుకులకుంట గ్రామానికి చెందిన సురేష్ బ్లేడ్‌తో గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... ఇటుకులకుంట గ్రామానికి చెందిన సురేష్ సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో బ్లేడ్‌తో గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన చుట్టుపక్కల వారు సురేష్‌ను 108లో జంగారెడ్డిగూడెం ఆసుపత్రికి తరలిం చారు. మెరుగైన చికిత్స నిమిత్తం అక్కడి నుంచి రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు.

పోక్సో కేసులో నిందితునికి మూడేళ్ల జైలు

ముదినేపల్లి :పోక్సో కేసులో నిందితునికి న్యాయమూర్తి మూడేళ్ల జైలు, రూ.వెయ్యి జరిమాని విధించారు. ఎస్ఐ వెంకట్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. 2018 అక్టోబర్ 25వ తేదీన ముదినేపల్లి మండలంలోని ఓ గ్రామంలో బాలిక ఒంటరిగా ఇంట్లో ఉండగా, అదే గ్రామానికి చెందిన వినుకొండ సునీల్‌కుమార్ బిస్కెట్ ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అదే సమయంలో బాలిక తల్లి బాలికను పిలవగా నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. ముదినేపల్లి పోలీస్ స్టేషన్‌లో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ పోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి జైలు, జరిమానా విధించారు.

కాలువల్లో పూడికతీత పనులు

ప్రజాశక్తి - మండవల్లి

కాలువల్లో గుర్రపుడెక్క, తూడు దట్టంగా పెరిగిపోవడంతో నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడుతుందని మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు అన్నారు. ఎల్ఎస్ డ్రెయిన్ ద్వారా నీరు ప్రవహించే విధంగా పూడికతీత పనులను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటూరు నుంచి నందిగామ లంక కొల్లేరు వరకు సుమారు 12 కిలోమీటర్ల మేర ఎల్ఎస్ డ్రెయిన్ ఉందన్నారు. దానిలో 15 ఏళ్లుగా పూడికతీతలు తీయకపోవడంతో గుర్రపు డెక్కతో కూడిన తూడు కికిస్తా దట్టంగా పెరిగిపోయి నీరు దిగువకు ప్రవహించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మరో పక్క డ్రెయిన్‌లో నీరు పారకపోవడంతో ఆక్వా రైతులు చెరువుల్లో నీరు తోడుకునే వీలు లేకుండాపోయిందని ఇటీవల కురిసిన వర్షాలకు డ్రెయిన్ పొంగి గ్రామాల్లోని రోడ్లపైకి మురుగునీరు చేరుకుందన్నారు. దీంతో కైకలూరు ఎంఎల్ఎ కామినేని శ్రీనివాసరావు, గుడివాడ ఎంఎల్ఎ వెనిగల రాము ఇరువురి ఆదేశాల మేరకు డ్రెయిన్‌లో పేరుకుపోయిన తూడును తొలగించేందుకు రైతులు ముందుకొచ్చారన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎంపిపి సత్యనారాయణ

ఘనంగా సత్యనారాయణ పుట్టినరోజు వేడుక

ప్రజాశక్తి - ముదినేపల్లి

ముదినేపల్లి ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైసిపి స్థానిక కార్యాలయంలో రామిశెట్టి సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతిని ధులు, శ్రేయోభిలాషులు పార్టీ కార్యాలయానికి చేరుకుని సత్యనారాయణకు పుష్పగుచ్చాలు అందించి, శాలువలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనతో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం పార్టీ శ్రేణులతో సందడిగా మారింది. అభినందనలు తెలిపిన వారిలో గంటా సంధ్య, వైస్ ఎంపిపిలు సిహెచ్.సునీత, రాచూరి రాధ, మోట్రూ ఏసుబాబు, శీలం రామకృష్ణ, కె.విష్ణువర్ధన్, బత్తుల కిషోర్, దగాని కోటేశ్వరరావు, మేడూరి వెంకటేశ్వరరావు, అల్లాబక్షు, సాక్షి సాయి, పోకల కృష్ణ, మీసాల రామకృష్ణ ఉన్నారు.

'జనసేన సభ్యత్వాల్లో జిల్లా ప్రథమ స్థానం సాధించాలి'

ప్రజాశక్తి - ఉంగుటూరు

క్రియాశీలక సభ్యత్వ నమోదులో జిల్లాలో మొదటి స్థానం సాధించేందుకు అందరూ కృషి చేయాలని ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు పిలుపునిచ్చారు. మంగళవారం ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయం వద్ద క్రియాశీలక సభ్యులకు మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు గాయాలపాలైన ఉంగుటూరు నియోజకవర్గం గణపవరం మండలం చిలకంపాడు గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు ఇనపకుర్తి గోపీకి రూ.50 వేల ఇన్సూరెన్స్ చెక్కును, జల్లి కాకినాడ గ్రామానికి చెందిన నీలపాటి నరసింహమూర్తికి రూ.25,096 ఇన్సూరెన్స్ చెక్కును పంపిణీ చేశారు.

గెజిట్ నోటిఫికేషన్ నిలిపివేతపై విఆర్‌ఎల సంఘం హర్షం

ఏలూరు అర్బన్ :జిపిఎస్ జిఒ గెజిట్ నోటిఫికేషన్ నిలుపుదల చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం పట్ల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్రరాజు మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులు కాదన్నా కావాలని బలవంతంగా తీసుకొచ్చిన జిపిఎస్ జిఒపై ఉద్యోగులు తీవ్ర అసంతృపిగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన జిఒపై ఇప్పుడు ఎవరికీ తెలియకుండా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంపై వెంటనే విచారణకు ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించడంపై సిఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యానవన పంటలతో రైతులకు లాభాలు

ప్రజాశక్తి - ముసునూరు


ముసునూరులో మొక్కలు నాటుతున్న ఎపిఒ

ఉద్యానవన పంటలు రైతులకు ఎంతో లాభాన్ని చేకూరుస్తాయని ముసునూరు మండల ఎపిఒ టి.రోజ్‌లీలా అన్నారు. మంగళవారం ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం ద్వారా మండలంలోని 16 గ్రామాల్లో 94 మంది రైతులకు 153 ఎకరాల్లో మామిడి, జామ, కొబ్బరి, తైవాన్ జామ, పామాయిల్ మొక్కలు, సీతాఫలం, నిమ్మ, జీడిమామిడి, తదితర పంటల మొక్కలు అందించడంతో పాటు వాటి మందులు, సస్యరక్షణ చర్యలు కూడా చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ 2024-2025 ఆర్థిక సంవత్సరానికి మొక్కలు మంజూరు చేయడంతో పాటు ఉపాధి హామీ కూలీల ద్వారా నాటించనున్నట్లు చెప్పారు. ఇంకా 50 ఎకరాల్లో పలు ఉద్యానవన పంటలకు రైతులు మొగ్గు చూపగా ఉన్నతాధికారులకు నివేదిక పంపి ఎంపికైన తర్వాత మళ్లీ రెండో విడత ఆ రైతులకు కుడా వారు కోరిన మొక్కలను అందించి ప్లాంటేషన్ చేయనున్నట్లు తెలిపారు. గత 2022-2023లో సుమారు 20 ఎకరాల్లో 2023-2024లో 11 ఎకరాల్లో మాత్రమే రైతులకు అందించగా ఈ ఏడాది ఎక్కువ మంది రైతులకు అందించామని తెలిపారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించండి

సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణచైతన్య

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్

పారిశుధ్య కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, వారికి మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య డిమాండ్ చేశారు. జంగారెడ్డిగూడెం మండల సిపిఐ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల కాలంలో ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వారికి వెంటనే మొత్తం బెనిఫిట్స్ అందించాలని, ఉద్యోగ విమరణ చేసిన కార్మికుల కుటుంబాల్లో అర్హత కలిగి ఉపాధి, ఉద్యోగ్యం కోరనవారికి వెంటనే ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కూనపాముల విగ్నేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జంపన వెంకటరమణ రాజు, ఎఐటియుసి మండల కార్యదర్శి కుంచె వసంతరావు, జంగారెడ్డిగూడెం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పారిశుధ్య విభాగం అధ్యక్ష, కార్యదర్శులు కొత్తూరి నాగేశ్వరరావు, బొక్క శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సిసిఆర్‌సి కార్డులతో కౌలు రైతులకు మేలు

ప్రజాశక్తి - ఉంగుటూరు

వ్యవసాయ భూములను సాగుచేసే కౌలు దారులకు ప్రభుత్వం అందించే సిసిఆర్‌సిలు ఎంతో ఉపయోగమని, సద్వినియోగం చేసుకోవాలని నారాయణపురం సర్పంచి దిడ్ల అలకనంద అన్నారు. మంగళవారం నారాయణపురం సచివాలయంలో సిసిఆర్‌సి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో 6,334 మందికి కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు ఇవ్వాలని అధికారులు నిర్ధారించారు. ఇప్పటివరకు జరిగిన గ్రామ సభలో 286 కార్డులు అందించామని మండల వ్యవసాయాధికారి బాలిన వెంకటేష్ తెలిపారు. కార్డులు కావాలని అడిగిన ప్రతి సాగుదారుడికి సిసిఆర్‌సి నిబంధనలు అనుసరించి ఇవ్వడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ గ్రామ సహాయకులు మౌనిక, సోనియా, ఎంపిటిసి సభ్యులు బండారు నాగ వెంకట సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి జవ్వాది నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

నూజివీడులో స్టాప్ డయేరియా

నూజివీడు టౌన్ :నూజివీడు మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు నూజివీడు పట్టణంలోని ఆరో వార్డు సచివాలయ పరిధిలో ఉన్న అమ్మవారి తోటలో మంగళవారం స్టాప్ డయేరియా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. మురికి నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమలు ఎక్కువగా ఉంటాయన్నారు. దోమ కాటు వల్ల మలేరియా, డెంగీ వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. మురికి నీరు ఉన్న చోట బ్లీచింగ్ చల్లాలని సూచించారు. పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఆరో వార్డు సచివాలయ సిబ్బంది, శానిటరీ వర్కర్లు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనుల పరిశీలన

మండవల్లి :జాతీయ రహదారి అభివృద్ధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకుని అభివృద్ధికి సహకరించాలని ఎన్‌హెచ్ డిఇ సత్యనారాయణ కోరారు. మండల కేంద్రమైన మండవల్లిలో డ్రెయినేజీ నిర్మాణంలో నెలకొన్న సమస్యలను ఆయన మంగళవారం పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు, బాధితులు ఆయనను పలు సమస్యలపై నిలదీశారు. స్థలాన్ని కొనుగోలు చేసి పనులు నిర్వహించాలని జెసి ఆదేశాలు ఉన్నప్పటికీ కొనుగోలు చేయకుండా కాంట్రాక్టర్ దౌర్జన్యానికి దిగుతుంటే మీరేం చేస్తున్నారంటూ గోర్తి సుబ్రహ్మణ్యం కుమారుడు రాధాకృష్ణ ప్రశ్నించాడు. ముగ్గురికి చెందిన స్థలంలో 58 గజాలు ప్రభుత్వం కొనుగోలు చేస్తే కేవలం తన స్థలంలోనే ఎన్ని గజాలు తీసుకున్నారో చెప్పాలంటూ వెంకటేశ్వరరావు అధికారులను నిలదీశాడు. వంకరగా నిర్మిస్తున్న డ్రెయినేజీ వల్ల ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొంటాయన్నారు. స్టేషన్ రోడ్డులో గతంలో రైల్వే స్టేషన్ వైపు నుంచి జాతీయ రహదారి కింద నుండి డ్రెయినేజీ వెళ్లే విధంగా తూములు ఉన్నాయని, రోడ్డు అభివృద్ధిలో భాగంగా ఆ ప్రాంతంలో తిరిగి తూములు ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ డ్రెయినేజీ నిర్మాణంలో నెలకొన్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని చెప్పారు. స్టేషన్ రోడ్డులో తూములు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానన్నారు.

పలుచోట్ల 'మీకోసం-మీ చింతమనేని'

దెందులూరు :మీ కోసం - మీ చింతమనేని కార్యక్రమంలో భాగంగా పెదవేగి మండలం వేగివాడ, చక్రాయగూడెం, మొండురు గ్రామాల్లో దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ పర్యటించారు. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి గ్రామాల్లోని పలు కాలనీల రోడ్లపై కాలి నడకన తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. సత్వరమే గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుని, వాటి స్థితి నివేదికలు తనకు అందించాలని సంబంధిత అధికారులకు ఎంఎల్ఎ ఆదేశాలు జారీ చేశారు.

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. No. 163/2022
O.S. No. 34/2015

Between:
1. గడ్డి జయ ఆదిత్య దుర్గా ఫణీంద్ర
2. గడ్డి మురళీ సాయి పవన్‌కుమార్
-పిటీషనర్లు/ వాద్లు
మరియు
1. శ్రీమతి గడ్డి సూరమ్మ (డైడ్)
2. గడ్డి వెంకటేశ్వరరావు (డైడ్)
3. గడ్డి సూరిబాబు & వగైరా
-రెస్పాండెంట్లు/ ప్రతివాద్లు

టు:
ప్రతిపాదిత రెస్పాండెంట్లు/ 8, 9, 12 ప్రతివాద్లు:
8. బొజ్జా సాగర్, తండ్రి: నాగేశ్వరరావు, డోర్ నెం. 9-1-95, పెద్ద పోస్టాఫీసు వద్ద, పెద్ద రామాలయం వద్ద, జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం మండలం, ప॥గో॥జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా.
9. బొజ్జా సౌజన్య, తండ్రి: నాగేశ్వరరావు, డోర్ నెం. 9-1-95, పెద్ద పోస్టాఫీసు వద్ద, పెద్ద రామాలయం వద్ద, జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం మండలం, ప॥గో॥జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా.
12. శ్రీమతి చనపతి మహేశ్వరి, భర్త: నాగేశ్వరరావు, తండ్రి: లేటు గడ్డి వెంకటేశ్వరరావు, డోర్ నెం. 8-117, ఇ-సేవా కేంద్రం వద్ద, జంగారెడ్డిగూడెం రోడ్డు, జంగారెడ్డిగూడెం, ప॥గో॥జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో ప్రతివాదిత రెస్పాండెంట్లు/ 8, 9, 12 ప్రతివాదులు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు/ సమన్లు పంపించుచున్నప్పటికీ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున, మీరు **ది. 13-08-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియపరచుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ బి.వి.కృష్ణారెడ్డి
శ్రీమతి అల్లూరి సుధాదీపిక
స్థలం: కొవ్వూరు అడ్వకేట్స్, కొవ్వూరు
తేది:12-7-24 సెల్: 9346792907

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. No. 162/2022
O.S. No. 34/2015

Between:
1. గడ్డి జయ ఆదిత్య దుర్గా ఫణీంద్ర
2. గడ్డి మురళీ సాయి పవన్‌కుమార్
-పిటీషనర్లు/ వాద్లు
మరియు
1. శ్రీమతి గడ్డి సూరమ్మ (డైడ్)
2. గడ్డి వెంకటేశ్వరరావు (డైడ్)
3. గడ్డి సూరిబాబు & వగైరా
-రెస్పాండెంట్లు/ ప్రతివాద్లు

టు:
ప్రతిపాదిత రెస్పాండెంట్లు/ 8, 9, 12 ప్రతివాద్లు:
8. బొజ్జా సాగర్, తండ్రి: నాగేశ్వరరావు, డోర్ నెం. 9-1-95, పెద్ద పోస్టాఫీసు వద్ద, పెద్ద రామాలయం వద్ద, జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం మండలం, ప॥గో॥జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా.
9. బొజ్జా సౌజన్య, తండ్రి: నాగేశ్వరరావు, డోర్ నెం. 9-1-95, పెద్ద పోస్టాఫీసు వద్ద, పెద్ద రామాలయం వద్ద, జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం మండలం, ప॥గో॥జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా.
12. శ్రీమతి చనపతి మహేశ్వరి, భర్త: నాగేశ్వరరావు, తండ్రి: లేటు గడ్డి వెంకటేశ్వరరావు, డోర్ నెం. 8-117, ఇ-సేవా కేంద్రం వద్ద, జంగారెడ్డిగూడెం రోడ్డు, జంగారెడ్డిగూడెం, ప॥గో॥జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో ప్రతివాదిత రెస్పాండెంట్లు/ 8, 9, 12 ప్రతివాదులు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు/ సమన్లు పంపించుచున్నప్పటికీ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున, మీరు **ది. 13-08-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియపరచుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ బి.వి.కృష్ణారెడ్డి
శ్రీమతి అల్లూరి సుధాదీపిక
స్థలం: కొవ్వూరు అడ్వకేట్స్, కొవ్వూరు
తేది:12-7-24 సెల్: 9346792907

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. No. 161/2022
O.S. No. 34/2015

Between:
1. గడ్డి జయ ఆదిత్య దుర్గా ఫణీంద్ర
2. గడ్డి మురళీ సాయి పవన్‌కుమార్
-పిటీషనర్లు/ వాద్లు
మరియు
1. శ్రీమతి గడ్డి సూరమ్మ (డైడ్)
2. గడ్డి వెంకటేశ్వరరావు (డైడ్)
3. గడ్డి సూరిబాబు & వగైరా
-రెస్పాండెంట్లు/ ప్రతివాద్లు

టు:
ప్రతిపాదిత రెస్పాండెంట్లు/ 8, 9, 12 ప్రతివాద్లు:
8. బొజ్జా సాగర్, తండ్రి: నాగేశ్వరరావు, డోర్ నెం. 9-1-95, పెద్ద పోస్టాఫీసు వద్ద, పెద్ద రామాలయం వద్ద, జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం మండలం, ప॥గో॥జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా.
9. బొజ్జా సౌజన్య, తండ్రి: నాగేశ్వరరావు, డోర్ నెం. 9-1-95, పెద్ద పోస్టాఫీసు వద్ద, పెద్ద రామాలయం వద్ద, జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం మండలం, ప॥గో॥జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా.
12. శ్రీమతి చనపతి మహేశ్వరి, భర్త: నాగేశ్వరరావు, తండ్రి: లేటు గడ్డి వెంకటేశ్వరరావు, డోర్ నెం. 8-117, ఇ-సేవా కేంద్రం వద్ద, జంగారెడ్డిగూడెం రోడ్డు, జంగారెడ్డిగూడెం, ప॥గో॥జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో ప్రతివాదిత రెస్పాండెంట్లు/ 8, 9, 12 ప్రతివాదులు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు/ సమన్లు పంపించుచున్నప్పటికీ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున, మీరు **ది. 13-08-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియపరచుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ బి.వి.కృష్ణారెడ్డి
శ్రీమతి అల్లూరి సుధాదీపిక
స్థలం: కొవ్వూరు అడ్వకేట్స్, కొవ్వూరు
తేది:12-7-24 సెల్: 9346792907

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)ఏలూరు వారి కోర్టులో
ఓ.యస్. నెం. 53/2024

బిట్వీన్:
శ్రీ చిలకలపూడి రామ్ గోపాల్ -వాది
మరియు
శ్రీమతి కోరుకొండ కోటేశ్వరిలక్ష్మి వగైరా -ప్రతివాదులు

పై నంబరు దావాలో ప్రతివాదులు శ్రీమతి కోరుకొండ కోటేశ్వరిలక్ష్మి W/o. (లేటు) కె. దివ్యఅప్పారావురామకృష్ణ 2. కోరుకొండ లలిత్‌సాయిఅప్పారావు S/o. (లేటు) కె. దివ్యఅప్పారావురామకృష్ణ, 3. కోరుకొండ కార్తీక్ S/o. (లేటు) కె. దివ్యఅప్పారావురామకృష్ణ, 2,3, ప్రతివాదులు మైనర్లు అయినందున వీరి తల్లి కోరుకొండ కోటేశ్వరిలక్ష్మి గార్డియన్ ie 1వ రెస్పాండెంటు, 4. శ్రీమతి కోరుకొండ జానకమ్మ W/o. (లేటు) కె. దివ్యఅప్పారావు R/o. Plot No. 401, 4వ ఫ్లోరు, శివకేశవ రెసిడెన్సీ, పోలీస్ క్వార్టర్సు, వద్ద అగ్రహారం, ఏలూరు, వారలకు దావా సమన్లు అమలు కొరకు **ది.19-08-2024వ తేదీకి వాయిదా అయివున్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు దావా సంగతులు తీర్మానించెదరు.

ఏలూరు **కందుల కృష్ణమోహన్**
తేది:15-07-2024 అడ్వకేట్, ఏలూరు
సెల్: 98484 83757

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)ఏలూరు వారి కోర్టులో
I.A.No. 284/2024
in O.S.No. 53/2024

బిట్వీన్:
శ్రీ చిలకలపూడి రామ్‌గోపాల్ పిటీషనరు/వాది
మరియు
శ్రీమతి కోరుకొండ కోటేశ్వరిలక్ష్మి వగైరా రెస్పాండెంట్లు -ప్రతివాదులు

పై నంబరు పిటీషనులో రెస్పాండెంట్లు 1. శ్రీమతి కోరుకొండ కోటేశ్వరిలక్ష్మి W/o. (లేటు) కె. దివ్య అప్పారావు రామకృష్ణ 2. కోరుకొండ లలిత్‌సాయిఅప్పారావు S/o. (లేటు) కె.దివ్యఅప్పారావురామకృష్ణ, 3. కోరుకొండ కార్తీక్ S/o. (లేటు) కె. దివ్య అప్పారావు రామకృష్ణ, 2,3, రెస్పాండెంట్లు మైనర్లు అయినందున వీరి తల్లి కోరుకొండ కోటేశ్వరిలక్ష్మి గార్డియన్, ie. 1 వ రెస్పాండెంటు,4 శ్రీమతి కోరుకొండ జానకమ్మ W/o. (లేటు) కె. దివ్యఅప్పారావు R/o. Plot No. 401, 4వ ఫ్లోరు, శివకేశవ రెసిడెన్సీ, పోలీస్ క్వార్టర్సు వద్ద, అగ్రహారం, ఏలూరు, ప॥గో॥జిల్లా అను వారలకు నోటీసులు అమలు కొరకు **ది.19-08-2024వ తేదీకి వాయిదా అయివున్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు పిటీషను సంగతులు తీర్మానించెదరు.

ఏలూరు **కందుల కృష్ణమోహన్**
తేది:15-07-2024 అడ్వకేట్, ఏలూరు
సెల్: 98484 83757

దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

స్టాప్ డయేరియా క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా మలేరియా విభాగం వారితో 14వ డివిజన్ పోణంగిలోని హరిజనపేట, వెలమపేట, ఎస్‌సి కాలనీ, సాయిబుపేట, సవర్లపేట, కాపుపేట, పాత పోణంగి తదితర ప్రాంతాల్లో దోమల లార్వా నిర్మూలనకు చర్యలు తీసుకున్నారు. పిచికారీ, మురుగు కాలువ కల్వర్టు కింద ఫాగింగ్, ఖాళీ స్థలాల్లో ఉన్న నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు.

CHANGE OF NAME AND DOB

I,S.MAHESWARI Alias MAHESWARI JAGADALA, W/o. ADINARAYANA JAGADALA, Hindu, Female, aged about 39 years, R/o. D.No. 6-127, R. S. Rangapuram, Bethamcherla, Rangapuram, Bethamcherla Mandal, Kurnool District, A.P., India. I request concerned authorities to consider and recognise the said two forms of names i.e., S. MAHESWARI and MAHESWARI JAGADALA are one the same which names are belonging to myself only. I submit that My Date of birth as per Aadhaar Card 01-01-1985. My Husband Army Marriage Declaration form as incorrect Date of Birth is 06-03-1985. My Correct Date of Birth is 01-01-1985.

NOTICE
IN THE COURT OF THE PRL. DIST. JUDGE: GUNTUR
T.O.P.No: 1461 / 2022

Between:
Smt.Pachava Subba Rathnam and Others. ....Petitioners
And
M/s.Santhi Housing Plots Owners Welfare Association, Rep.by its Secretary Smt. R. Suhasini & Others. .... Respondent's
To,
R-38: Eemani Kalyani, W/o. Eemani Sai Ram,R/o.D.No.2-190/2, Rayannapalem (Po), Kondalaraopalem, Pedavegi (Md), West Godavari Dist.

పైనెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్‌కి నోటీసు నిమిత్తం పేపరు పబ్లికేషన్‌ద్వారా తెలియజేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి యున్నారు. కావున పైన ఉదహరించిన రెస్పాండెంట్ **ది.14-08-2024**న **ఉ.గం.10-30ని.**లకు పైకోర్టువారిఎదుట హాజరై తమకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

గాదంశెట్టి రామకృష్ణ
పిటీషనర్స్ తరపు న్యాయవాది, మంగళగిరి, గుంటూరు. సెల్: 9848504078

In The Court Of The Hon'ble Civil Judge:(JuniorDivision) Bhimadole
O.S.No.92/2019

Between:
Sri Ch. Bollineni Srinivasa Rao ***...Plaintiff***
And
Sri Kalapala Subbarao and another ***...Defendants***

పై నంబరు దావాలో 2వ Defendant అయిన Sri. Kalapala Santhi harsha S/o Venkata Sadhasiva Rao R/o. D.No.17-154 Sathyanarayana Puram, H/o Dendulur Village and Mandal, Bhimadolu JCJ, అను వారికి నోటీసుల అమలు కొరకు **ది. 05-08-2024వ** తేదీన వాయిదా అయివున్నది. సదరు వాయిదా రోజు **ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని వచ్చి మీ ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేని యెడల వారి పరోక్షమందు సంగతులు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

భీమడోలు **E.SRINIVASA BABU**
తేది:10-07-2024 Advocate, Ameenapet, Eluru.
Cell: 08812-239498

మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S.No.469/2020

బిట్వీన్:
బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆలమూరు బ్రాంచి ...వాది
మరియు
బొర్రా శివకుమార్ మరియొకరు ...ప్రతివాదులు

To.
Defendant No.1: Borra Siva Kumar, S/o.Sankar Narayana, H/M,A.a.53 Yrs, Agriculture, Gaggiparru, Elamanchili Mandal, W.G., A.P.
Defendant No.2: Vemula Jayaraju, S/o.Yerrayya, A.a.39 Yrs, H/M, Agriculture, Kontheru, Gaggiparru, Elamanchili Mandal, W.G., A.P.

పై నంబరు దావాలో ప్రతివాదులయిన మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 26.07.2024వ** తేదీకి వాయిదా వేసినారు. కావునా ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు శ్రీపైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

CH.DURGA POORNIMA
Advocate, Eluru. Cell:7386441140

మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S.No.496/2020

బిట్వీన్:
బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆలమూరు బ్రాంచి ...వాది
మరియు
మెట్ల ఇందిరాదేవి మరియొకరు ...ప్రతివాదులు

To.
Defendant No.1: Metla Indira Devi, W/o.Satyanarayana, H/FM, A.a.43 Yrs, Agriculture, Gaggiparru(V), Elamanchili Mandal, W.G., A.P.
Defendant No.2: Thonta Srinivasa Rao, S/o.Rama Rao, H/M, Agriculture, Sambhunipeta, Palakollu, Palakollu (M), W.G., A.P.

పై నంబరు దావాలో ప్రతివాదులయిన మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 26.07.2024వ** తేదీకి వాయిదా వేసినారు. కావునా ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు శ్రీపైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

CH.DURGA POORNIMA
Advocate, Eluru. Cell:7386441140